సమన్వయంతో పని చేయాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్
- కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

టీఎన్‌జీవోస్ కాలనీలోని వార్డు కార్యాలయంలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, సర్కిల్ ఉపకమిషనర్ రవికిరణ్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు అర్హులైన ప్రజలంతా తమ దరఖాస్తులు అందించి లబ్ధిపొందాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ కాలనీలోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సెంటర్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. అధికారులతో కలిసి ప్రజల దరఖాస్తులను స్వీకరించి అందజేశారు. అలాగే ప్రజలతో ఆయన మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రజలెవరికీ సమస్యలు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తాను రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేస్తానన్నారు. అర్హులందరూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తాను పాటుపడుతానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం నిరుపేదలకు, అర్హులకు అందేలా చూస్తానన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజలు తమతమ వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సెంటర్లకు వచ్చి దరఖాస్తులను అందించాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి తాను ఎల్లప్పుడు ముందుంటానన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన తన వద్దకు నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయాలన్నారు. అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవికిరణ్, బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు టి.ప్రేమ్‌గౌడ్, కాశీగారి యాదగిరి, గుమ్మడి కుమార్, కొండల్‌ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలను కల్పించండి..

మణికొండ, డిసెంబర్ 29: తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో శుక్రవారం కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న అభయహస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర మున్సిపల్‌శాఖ అదనపు డైరెక్టర్ జాన్ శాంసన్, జాయింట్ డైరెక్టర్ కృష్ణమోహన్‌రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. సర్కారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల పథకంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు సంస్థాగత అధికారులు చొరవ చూపాలని కోరారు. దరఖాస్తుదారులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దరఖాస్తు పారాలను లబ్ధిదారులు కోరిన విధంగా నింపాలని సూచించారు. నిజమైన లబ్ధిదారులకు సర్కారు పథకాలు అందేవిధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, డీఈ నర్సింహ రాజు, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ యోగేశ్‌నాయక్, ఆర్ఐలు మోహన్‌రావు, అఖిల్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 29: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీలతో పాటు శంషాబాద్ మున్సిపాలిటీలోని 25 వార్డుల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ అదనపు డైరెక్టర్ జాన్ శాంసన్, జాయింట్ డైరెక్టర్ కృష్ణ మోహన్‌రెడ్డి తదితరులు



మణికొండలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్

ప్రజా సంక్షేమం సర్కారు లక్ష్యం

మణికొండ, డిసెంబర్ 29: తెలంగాణ ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండోరోజు గండిపేట మండల పరిధిలోని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల్లో ఆరు గ్యారంటీల దరఖాస్తు సేకరణ కార్యక్రమం ఆయా వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రజలంతా సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను పొందేందుకు దరఖాస్తులు విధిగా చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకానికి నిజమైన అర్హులను గుర్తించి పథకాల అమలు కోసం సర్కారు ప్రణాళికలు రూపొందించిందన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు, అధికారుల పర్యవేక్షణలో అభయహస్తం కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకంతో పేద, సామాన్య మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి సర్కారు పథకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నిజమైన అర్హులంతా తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేర్వేరుగా కొనసాగుతున్న ఆయా వార్డుల్లో పాల్గొన్న నాయకులు మాజీ ఎంపీపీ మల్లేశ్, మాజీ సర్పంచ్‌లు గంగయ్య, నర్సింహ, నరేశ్, సింగిల్ విండో చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం..

ఆదమ్మ (ఫైల్)

మలక్‌పేట, డిసెంబర్ 29: మహిళ అదృశ్యమైన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సురేశ్ కథనం ప్రకారం.. సలీంనగర్ ఆర్‌కే యునైటెడ్ రెసిడెన్సీ నివాసి ఎం.నారాయణస్వామి అదే అపార్ట్‌మెంట్‌లో ఎనిమిదేండ్లుగా వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. అతడి భార్య ఆదమ్మ తొమ్మిదేండ్లుగా అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. కాగా ఈనెల 26న నారాయణస్వామి విధుల్లో ఉండగా అతడి భార్య ఆదమ్మ మధ్యాహ్నం రెండున్నర గంటలకు అపార్ట్‌మెంట్ నుంచి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో పలు చోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలకు వెళ్లిన బాలుడు అదృశ్యం..

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 29: పాఠశాలకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలమాకుల గ్రామానికి చెందిన సుమంత్(16) ఆదే గ్రామంలోని ఓ పాఠశాలకు రోజుమాదిరిగా వెళ్లున్నట్లు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన అతడు తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సంక్రాంతి సరదా కవితా పోటీలు..

సైదాబాద్, డిసెంబర్ 29: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్, హ్యాపి ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ''సంక్రాంతి సరదా కవితల'' పోటీలను జనవరి 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వైఎస్ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో 15 సంవత్సవరాల వయస్సు నుంచి 75 సంవత్సరాల వరకు వారు స్వయంగా రాసిన కవితలను 18పంక్తులను మించకుండా పంపించవచ్చునని, అందులో అర్హత పొందిన కవితలలో ఉత్తమ కవితలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను అందజేస్తామని తెలిపారు. తమ కవితలను 9849569626 నంబర్‌కు వాట్సాప్ పంపించాలని, తమ కవితలను పంపించటానికి జనవరి 4వ తేదీ చివరి రోజు. కవితా పోటీల్లో పాల్గొన్న కవులందరికీ చిరు సత్కారం అందిస్తామని, మరిన్ని వివరాల కోసం 9849569626 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

రెండోరోజు తప్పని తిప్పలు

- కౌంటర్ల వద్ద దరఖాస్తుల కొరత..
- వెనుదిరిగిన జనం

మలక్‌పేట డివిజన్‌లోని ప్రిన్స్ బాడీగార్డ్ లేన్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని సందర్శించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

సైదాబాద్, డిసెంబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకం ఐదు గ్యారంటీలను అమలు చేసేందుకు చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ రెండోరోజు ఫారాల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ప్రజల రద్దీ పెరిగింది. రద్దీకి అనుగుణంగా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచకపోవటంతో పలు జిరాక్స్ సెంటర్లను ఆశ్రయించారు. కలర్ జిరాక్స్ ఫారాలను రూ.40 చొప్పున వసూళ్లు చేయగా, ఫారాం డౌన్ లోడ్‌కు రూ.100 తీసుకొని అందజేశారు. ప్రజలకు అవసరమైన మేరకు దరఖాస్తు ఫారాలను అందుబాటులో పెట్టకపోవటంతో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మలక్‌పేట, డిసెంబర్ 29: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు. పాత మలక్‌పేట డివిజన్‌లోని ప్రిన్స్ బాడీగార్డ్ లేన్, సాలార్ యే మిల్లత్ కమ్యూనిటీ హాల్, శంకర్‌నగర్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, అప్జల్‌నగర్‌లోని సాలార్ యే మిల్లత్ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న ప్రజాపాలన కేంద్రాలను సందర్శించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తు ఫారంల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దరఖాస్తు ఫారాలు ప్రజా పాలన కేంద్రాల్లోనే ఫ్రీగా ఇస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకొని రసీదును పొందాలని సూచించారు. దరఖాస్తు ఫారంతోపాటు జత పర్చాల్సిన సర్టిఫికెట్లను కూడా సబ్‌మిట్ చేయాలని అన్నారు. మలక్‌పేట నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో డివిజన్‌కు నాలుగు కేంద్రాల చొప్పున ఏర్పాటు చేయటం జరిగిందని, అందరికీ అందుబాటులో ఉండేలా ఈ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, నాయకులు సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD

AS No. 485 of 2023

Between
G.Gayathri ...Appellant
AND
Garlapati Rajulu And others ...Respondents

T□
1. Garlapati Rajulu
S/o Late G. Buchi Venkaiah
Aged 81 Years Occ: Business
R/o. H.No. 2-23 Narsingii Village
Rajendranagar Mandal
Ranga Reddy District
2. Garlapati Pandurangam
S/o. G. Rajulu, Aged 56 years
Occ: Business, R/o. HNo. 2-23,
Narsingii Village Rajendranagar Mandal
Ranga Reddy District.
3. K. Prasad S/o. K. Chandraiah
Aged 42 Years Occ: Not known
R/o. Kammavaripalam Village
Kandukoor Mandal Prakasham District
4. N. Venkateshwarlu S/o. Naidu
Aged 53 Years Occ: Agriculture
R/o. Cherukuru Village
Ponnaluri Mandal Prakasham District
5. P. Ravindra Reddy
S/o. P. Neelakanta Reddy
Aged 46 Years, Occ: Business
R/o. Langer House, Hyderabad

Please take notice that the above named appellant filed the AS No 485 of 2023 aggrieved by the Decree and Judgment dated 28-06-2023 passed in O.S No. 49 of 2007 on the file of the Court of V Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar. The notice sent to you all by RPAD were returned un-served. Thus, the Hon'ble High Court permitted the appellant to serve notices upon you by way of publication and the matter stands posted on 12-01-2024 for your appearance through your advocates or personally.

Sd/- P. GAJENDRA MURTHY
Counsel for the appellant